## వృద్ధురాలికి బియ్యం,కిరణం చీర అందించిన ఎస్సై ఝాన్సీ, మరిపెడ సీఐ హతిరం



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో (సాంబ),ఆగస్టు5:** మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూర్ మండలంలో నివాసం ఉంటున్న కామరాపు దానమ్మ,వయసు 103 అయినవారు పట్టించుకోకుండా వదిలేయడంతో చాలా దీనసీయ పరిస్థితులో ఉన్నందున మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ నేతృత్వం లో చిన్నగూడూరు ఎస్సై ఝాన్సీ,మరిపెడ సీఐ హతీరం సహృదయం తో ఒక నెలకు సరిపోయేల కిరాణం సామాను, బియ్యం బస్తా, చీర అందించి బాసటగా నిలవడం జరిగింది తెలిపారు.

## ఎల్లాయిగూడెం పాఠశాలను సందర్శించిన సీఈఓ

**- ప్రధాన అధ్యాపకులు భద్రయ్యకు అభినందనలు**



**తొలి అక్షరం/చెన్నారావుపేట,ఆగస్టు5:** మండల కేంద్రంలోని ఎల్లాయిగూడెం ప్రాథమికోన్నత పాఠశాలను ఆకస్మి కంగా తనిఖీలను నిర్వహించి మ ధ్యాహ్న భోజనాన్ని పరిశించిన సీఈవో మధ్యాహ్న భోజనం,పాఠశాల పరిసరాలను పరిశీలించి హెచ్ఎం అంగుత్ భద్రయ్య కు అబినందనలు తెలియజేసిన ఈవో చెన్నారావుపేట మండలం ఎల్లాయిగూడెం ప్రాథమికోన్నత పాఠశాలను స్వచ్ఛదనం-పచ్ఛదనం'కార్యక్రమాలో భాగంగా సీఈవో మండల స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో శ్రీవాణిలు పాఠశాలను సందర్శించ దం జరిగింది ఇదే సమయం లో మధ్యాహ్నం భోజనం చేస్తున్న విద్యార్థుల మధ్యాహ్న భోజనం, నాణ్యత పాఠశాల పరిసరాలను టీచర్ ల పనితీరును పరిశీలించి అధికారులును ప్రశంసిస్తూ అబినం దనలు తెలిపారు కార్యక్రములో మండల స్పెషల్ ఆఫీసర్ బాలాజీ, ఎంపీడివో శ్రీవాణి,పాపయ్యపేట్ హెచ్ం ప్రభాకర్ రావు స్థానిక పాఠశాల హెడ్ మాస్టర్ ఆంగోత్ భద్రయ్య,టీచరులు సత్యనారాణ, స్వామి,యాకయ్య ,పావని,రాణి,సునీత పంచాయతీ కార్యదర్శి అవినాష్ తదితరులు పాల్గొన్నారు పరిశీలించారు.

## టిపిటిఎఫ్ నెల్లికుదురు మండల శాఖ ఏకగ్రీవంగా ఎన్నిక

**- అధ్యక్షులుగా యాకయ్య, ప్రధాన కార్యదర్శిగా సంగ శ్రీనివాస్**





**తొలి అక్షరం/నెల్లికుదురు,ఆగస్టు5:** నెల్లికుదురు టిపిటిఎఫ్ మండల శాఖ ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.సోమవారం మండలంలోని ఆలేరు ప్రాథమిక పాఠశాలలో జరిగిన మండల సర్వసభ్య సమావేశం జిల్లా అద్యక్షులు చుంచు శ్రీశైలం అధ్యక్షతన నిర్వహంచగా ఎన్నికల అధికారిగా బలాస్టి రమేష్ నేతృత్వంలో మండల అధ్యక్షులుగావై.యాకయ్య ప్రధాన కార్యదర్శిగా సంగ శ్రీనివాస్ ,జిల్లా కౌన్సిలర్లుగాకే.వెంకటేశ్వర్లు, నిక్కతున్నీసా,జపాల రాజు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## సిబ్బందిని నియమించకుండ "స్వచ్ఛదనం- పచ్ఛదనం" ఎలా సాధ్యం.?

**- టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు చుంచు శ్రీశైలం**

**తొలి అక్షరం/నెల్లికుదురు,ఆగస్టు5:** పారిశుధ్య సిబ్బందిని నియమించకుండ స్వచ్ఛదనం-పచ్ఛదనం కార్యక్రమాన్ని పాఠశాలల్లో ఎలా చేపట్టాలని టిపిటిఎఫ్ జిల్లా అద్యక్షులు చుంచు శ్రీశైలం ప్రశ్నించారు.సోమవారం టిపిటిఎఫ్ నెల్లికుదురు మండల సర్వసభ్య సమావేశం ప్రాథమిక పాఠశాల ఆలేరులో నిర్వహించగా ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు చుంచు శ్రీశైలం హాజరై, ఆయన మాట్లాడుతూ ఇటీవల బదిలీల్లో అనధికారికంగా చేసిన టీచర్ పోస్టుల రేషనలైజేషన్ కారణంగా పాఠశాలల్లో టీచర్ల కొరత ఏర్పడిందని, విద్యార్థులు ఎక్కువ ఉన్న చోట టీచర్లు లేకపోవడం, టీచర్లు ఎక్కువ ఉన్నచోట విద్యార్థులు లేకపోవడ విడ్డూరంగా ఉందని,టీచర్ల సర్దుబాటుకు కూడా అవకాశం లేకుండా ఉండడం వల్ల బోధనకు ఆటంకం కలుగుతుందని ఆందోళన వ్యక్తంచేశారు.ఉపాధ్యాయులు యాకయ్య, వెంకటేశ్వర్లు, నిక్కతున్నీసా,జంపాల రాజు శ్రీనివాస్, హరీష్,రాజు, రవి,మధు బాబు పద్మావతి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.




# తొర్రూర్ ఆర్యభట్ట స్కూల్ బస్సుకు తప్పిన పెను ప్రమాదం

**- డ్రైవరు మద్యం మత్తులో ఉండడమే దీనికి కారణం**
**- చెట్ల పొదల్లోకి దూసుకెళ్లిన ఆర్యభట్ట స్కూల్ బస్**
**- చిన్నపిల్లలతో చెలగాటమాడుతున్న పాఠశాల యాజమాన్యం - పిల్లల తల్లిదండ్రులు 100కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వడంతో వచ్చిన పోలీసులు**

**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్,ఆగస్టు5:** ఉదయం స్కూల్ పిల్లలని ఎక్కించుకొని వస్తున్న ఆర్యభట్ట స్కూల్ బస్సు అదుపుతప్పి చెట్లపొదలకు దూసుకెళ్లి చెట్టును ఢీకొన్న సంఘటన మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండలం చీకటాయపాలెం గ్రామంలో సోమవారం ఉదయం 7:40 ప్రాంతంలో చీకటాయపాలెం గ్రామం చెర్లపాలెం గోపాలగిరి పిల్లల్ని ఎక్కించుకొని గ్రామం నుండి బయలుదేరిన కొద్ది నిమిషాల్లోనే బస్సు డ్రైవరు మధ్య మత్తులో ఉండడంతో చెట్లపొదలకు దూసుకెళ్లి చెట్టును డీకొని సడన్గా ఆగడంతో పిల్లలకి స్వల్ప గాయాలు అయినాయి వెంటనే తెలుసుకున్న స్కూల్ యాజమాన్యం డ్రైవర్ను దాచిపెట్టి వేరే డ్రైవర్ను పంపించి పిల్లల్ని కూడా స్కూల్లోనే ఉంచుకున్నారు. కనీసం పిల్లల్ని హాస్పిటల్ కి తీసుకెళ్లి ఫస్ట్ ఎయిడ్ కూడా చేయించకుండా స్కూల్లోనే ఉంచుకోవడం గమనార్హం.స్కూల్ బస్సు మీద ఒక నెంబరు ఉంచి దానిపై స్టిక్కర్ వేసి ఇంకో నెంబర్ మీద బస్సు నడిపించడం చూసే వాళ్ళని ఆశ్చర్యం చేస్తుంది. ఇంత పెద్ద డివిజన్ కేంద్రంలో ఎన్నో స్కూలు ఉన్నా.... అధికారులు కూడా ఇంక నిర్లక్ష్యాన్ని ప్రదర్శించడం చాలా ఆశ్చర్యమేస్తుంది అని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఆర్యభట్ట స్కూల్లో ఇలాంటి స్కూలు బస్సు సంఘటనలు రెండు మూడు పర్యాయాలు జరిగిన




స్కూలు యాజమాన్యం తీరు మార్చుకోకపోవడం అధికారులు పట్టించుకోకపోవడం ఇంతవరకు న్యాయమో అర్థం కావడం లేదని తల్లిదండ్రులు వాపోయారు. ఇకపైనా అయిన జిల్లా కలెక్టర్, డీఈఓ, ఆర్టీవో వారు స్పందించి ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని పిల్లల తల్లితండ్రులు వేడుకుంటున్నారు.

# కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ఎన్నారైల కృషి మరువలేనిది

**- న్యూ జెర్సీలో ఎన్నారైలని ఉద్దేశించి ప్రసంగించిన సిఎం**

**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,ఆగస్టు5:** తెలంగాణాలో కాంగ్రెస్ గెలుపుకు ఎన్నారై ల కృషి చాలా ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు సోమవారం న్యూ జెర్సీలో పర్యటిస్తున్నారు రేవంత్ అభిమానులు భారీ కారు ర్యాలీ నిర్వహించారు రేవంత్ రెడ్డి రాక సందర్భంగా మూడు కిలోమీటర్ల మేర 200 కు పైగా కార్లతో ర్యాలీ నిర్వహించారు టి పి సి సి ఎన్నారై సెల్ కన్వీనర్ యల్మ రెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ ర్యాలీ జరిగింది ర్యాలీకి భారీగా అభిమానులు తరలివచ్చారు అనంతరం ఏర్పాటు చేసిన సమావేశానికి మూడు వేలకు పైగా తెలుగు ప్రజలు హాజరయ్యారు వారిని ఉద్దేశించి ఆయన ప్రసంగిస్తూ ప్రత్యేక రాష్ట్రం, మిగులు బడ్జెట్ తో ఉన్న రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చిన పదేళ్ళ విధ్వంస తెలంగాణను అభివృద్ధి






చేయాలంటే ఎన్నారై ల సహకారం చాలా అవసరమన్నారు. తెలంగాణ ఆర్థికంగా, ధృఢంగా అభివృద్ధి చెందాలంటే ఉచితాలు మంచివి కావు, కానీ ప్రస్తుత కొందరి పేదలకు, అర్హులకు అవసరం..ప్రతి ఒక్కరికి ఉద్యోగ అవకాశం కల్పించాలి , చేతి వృత్తులను ప్రోత్సహించాలి, ప్రభుత్వం ఇచ్చే ఉచితాల కోసం ప్రజలు ఎదురు చూసే పరిస్థితి రాకూడదు.ప్రతి తెలంగాణ బిడ్డకు మెరుగైన విద్య, వైద్యం అవసరం.. రాష్ట్రానికి ఆదాయ మార్గాలు సమకూర్చినపుడే ఏదైనా సాధ్యం, అందుకే ఇన్వెస్టర్స్ ని తెలంగాణాకి ఆహ్వానిస్తున్నాం, మీకు కావాల్సిన సహాయ సహకారాలు ప్రభుత్వం తరుపున మీకు అందిస్తామని ముఖ్యమంత్రి తెలియజేసారు.అలాగే భారీ కార్ల ర్యాలీకి న్యాయకత్వం వహించిన యల్మ రెడ్డి నరేందర్ రెడ్డి కి, అలాగే తమ వ్యక్తిగత పనులు మానుకుని ఈ సభను గ్రాండ్ సక్సస్ చేసిన టీంకు, వాలంటీర్లకు ముఖ్యమంత్రి దన్యవాదాలు తెలియజేసారు అని టిపిసిసి ఎన్ఆర్ఐ సెల్ కన్వీనర్ యల్మ రెడ్డి నరేందర్ రెడ్డి తెలిపారు.

## పచ్ఛదనంకు పాఠశాల అడ్రస్‌గా మారాలి

**- జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు**






**తొలి అక్షరం/కేసముద్రం,ఆగస్టు5:** జిల్లా విద్యాశాఖ అధికారి పి రామారావు స్వచ్ఛ దనం పచ్ఛదనం ప్రోగ్రామ్ లో భాగంగా సోమవారం నాడు తాళ్లపూసపల్లి ఉన్నత పాఠశాల లో పాల్గొనడం జరిగింది. వర్షాకాలం లో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఎక్కువ ఉంటుంది కావున మీయొక్క పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కోవాలన్నారు. ఈ ప్రక్రియ పాఠశాల నుండే ప్రారంభం కావాలన్నారు. పచ్ఛదనంకు పాఠశాల అడ్రస్ గా మరలాన్నారు.అలాగే ఎన్ ఏ ఎస్ 2024 సంసిద్ధత కొరకు సబ్జక్ట్స్ వారిగా ఓరియంటేషన్ కార్యక్రమం జరుగుతున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేసముద్రం స్టేషన్, కేసముద్రం విలేజ్ లలో హాజరై ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్ ఏ ఎస్,(నాస్) 2024 కు 3వ, 6వ మరియు 9వ తరగతి విద్యార్థుల ను ఇప్పటి నుండే ప్రత్యేక ప్రణాళిక తో సిద్ధం చేసి ఈసారి మంచి ఫలితాలు తీసుకొని రావాలి అని, ఉపాధ్యాయులు వ్యతిరేక దిశలో అలోచించి పురోగతి సాధించాలి అన్నారు. ప్రధానోపాధ్యాయులు కే. కనకయ్య, బి రాజు, వెంకట్రాంనర్సయ్య, సదయ్య, రిసోర్స్ పర్సన్స్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**తొలి అక్షరం/కేసముద్రం,ఆగస్టు5:** కేసముద్రం మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో రైతు వేదిక యందు కేసముద్రం తహసిల్దార్ దామోదర్ అధ్యక్షతన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహబూబాబాద్ శాసనసభ్యులు భూక్య మురళి నాయక్ పాల్గొని చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. కేసముద్రం మండలానికి చెందిన 149 మంది లబ్ది దారులకు కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులను ఒక కోటి 50 లక్షల 17వేల 284 రూపాయలను అందజేసిన మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్,అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పెద్ద మొత్తంలో ఈ యొక్క కేసముద్రం మండల కేంద్రనికి 149 కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు రావడం చాలా సంతోషకరం అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరావు, డిసిసి ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్ రెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ బండారు వెంకన్న, ముధుగిరి సాంబయ్య, మాజీ సర్పంచ్లు, అధికారులు,కాంగ్రెస్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



## చేవెళ్ల ఎస్సీ డిక్లరేషన్ అమలు చేయాలి

**- తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన బిజెపి నాయకులు**
**- బిజెపి ఎస్సీ మోర్చా నాయకులు మంగళపల్లి యాకయ్య**



**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్, ఆగస్టు5:** బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర శాఖ పిలుపు మేరకు సోమవారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలో బీజేపీ ఎస్సీ మోర్చా నాయకులు మంగళ పెల్లి యాకయ్య ఆద్వర్యంలో స్థానిక తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించడం జరిగింది. బీజేపీ ఎస్సీ మోర్చా తొర్రూర్ అర్బన్ అధ్యక్షుడు మంగళపల్లి యాకయ్య మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఎస్సీ డిక్లరేషన్ ప్రకారం అధిక నిధులు కేటాయించాలని ఎస్సీ ఉపకులాలైన మాల మరియు మాదిగ కార్పొరేషన్లకు సం"నికి 750కోట్లు కేటాయించాలని అంబేద్కర్ అభయహస్తం కింద ప్రతీ కుటుంబానికి 12లక్షల ఆర్థిక సహాయం అందించాలని ప్రతీ ఎస్సీ కుటుంబానికి శాశ్వత ఇళ్లు నిర్మాణానికి 5లక్షల ఆర్థిక సహాయం అందించాలని ఎస్సీ యువత కు స్వయం ఉపాధి కై సబ్సిడీ రుణాలకు సం"నికి 1000కోట్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ తహశీల్దార్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి వినతి పత్రం సమర్పించడం జరిగింది అని, సిఎం రేవంత్ రెడ్డి ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు ఎస్సీ,ఎస్టీ,బీసీ, నిరుద్యోగ రైతు మహిళా డిక్లరేషన్లు ప్రకటించి తీరా గద్దెనెక్కి డిక్లరేషన్లను డైవర్ట్ చేస్తూ అన్ని వర్గాలను మోసం చేస్తున్నారు అని తెలిపారు.రాబోయే స్థానిక ఎన్నికల్లో రేవంత్ సర్కారు కు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని ఆయన హెచ్చరించారు.హామీల అమలు పై బీజేపీ ప్రజలతో కలిసి పోరాటం సాగిస్తుందని తెలిపారు. బీజేపీ నాయకులు పల్లె కుమార్ పైండ్ల రాజేష్ కిన్నెర యాదగిరి మూల శేఖర్ గట్టు రాంబాబు గంధం రాజు గట్ల భరత్ రాయపురం రాజకుమార్ ఛలపతీ రాజ్ నడిగడ్డ సందీప్ శీలం శ్రీనాథ్ నూకల నవీన్,తాటి జగదీష్ కుమ్మరికుంట్ల శివ భూక్యా నాగేష్ కె.రాంమ్మూర్తి బబ్లూ వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

## భారత్ అగ్రిమాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే మురళి నాయక్

**తొలి అక్షరం/కేసముద్రం,ఆగస్టు5:** కేసముద్రం మండల కేంద్రంలోని ఉప్పరపల్లి రోడ్డు కు పోలు మురళి, ముదిగిరి కట్టయ్య, అశోక్, దాసరి సంపత్, గుగులోత్ వెంకన్నల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భారత్ అగ్రిమాల్ ఫెర్టిలైజర్ షాప్ ను మానుకోట ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రైతులకు న్యాన్యమైన పురుగుల మందులను, విత్తనాలు, ఎరువులు ఇవ్వాలని రైతులకు ఉత్తమమైన సేవలందిస్తూ వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకుంటూ ఉన్నతమైన స్థానానికి ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగేశ్వరరావు, డిసిసి ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్ రెడ్డి, దన్నసరి సింగిల్ విండో మాజీ చైర్మన్ బండారు వెంకన్న, బేరువాడ మాజీ సర్పంచ్ ముదిగిరి సాంబయ్య, కదిరే సురేందర్, స్టేషన్ మాజీ సర్పంచ్ బట్టు శ్రీనివాస్, వీరేష్ యాదవ్, రావుల మురళి, వసంతరావు, కల్వల గ్రామ పార్టీ అధ్యక్షుడు గండి శ్రీనివాస్, బీరువాడ గ్రామ పార్టీ అధ్యక్షుడు కొమురయ్య, ముదిగిరి చిన్న సాంబయ్య, తండా వెంకటేశ్వర్లు, జలంధర్,అల్లం గణేష్ తదితరులు పాల్గొన్నారు.





